# భీష్ముడు

## మొదటి అంకము

[హిమాచ్ఛాదితములగు కొండలనడుమ పొగమంచు దట్టముగకురుస్తూ ఉంది. అరుణోదయకాంతులు ఎర్షగ్తువునందువలె కొంచెముగా గాన్పించుచున్నవి. భీష్ముడు కాషాయవస్త్రములను ధరించి ఒకపొడుగు కఱ్ఱ కొకసంచిని తగిలించుకొని పశ్చిమాభిముఖుడై పోవుచున్నాడు. అతనివెంట పోవుచున్న కర్షకుడు, వాని కుమారుడు, కొంత వెనుక వున్నారు.]

కర్షకుడు

(భీష్మునిపిలుచుచు) ఓయీ! అంతవడిగా పోకు. ఎక్కడున్నావు?

భీష్ముడు

ఇక్కడ.

కర్షకుడు

దారి తప్పుతావు. మంచు చూడు ఎట్లా మూసుకొని వస్తున్నదో! బారెడుదూరం కూడ చూపు ఆనడంలేదు.

కుమారుడు

నాయనా! ఇదిగో నెటియ.

సుధ

(అతనిమెడ కౌగలించుకొని) మీరెక్కడ అడుగుపెట్టినను నేను మి మ్మనుసరించెద.

భీష్ముడు

ఎట్టిపర్వతమును ఇద్ద రెక్కజాలనంత నిట్రముగ నుండదు.

వైద్యుడు

(రస్తాపైననే వచ్చి తోటగోడ వెలుపలప్రక్కనే నిలుచుండి) ఓహో! ఈపట్రకుగూడా సరసాలతో యేంపనివచ్చింది చెప్పుమా!

సుధ

ఓహో! మాముసలిధన్వంతరి; రండి. లోనికిరండి.

[పరుగెత్తుకొనివచ్చి తోటతలుపు తీయును.]

వైద్యుడు

వద్దు వద్దు! జొత్తుగా వయతప్పింది.....ఇటువంటిస్థలములోనే కదల కుండా యెప్పుడూ ఉండడం చాలాఅన్యాయం. ఈపొలుగాలి,కొండ గాలి, ఒళ్లుప్రాణం రెంటిని తెగ్గోసుకొనిపోతున్నది.

భీష్ముడు

అత్యను గాదు.

వైద్యుడు

అంతగా లేదనియా అనుకొనెదవు! నీవు చెప్పునది సరియేయని నేనొప్పు కొందును.నీ వంతనమ్మకంతో యేసత్యమునుగూర్చి బోధించుచుంటివో అది చాలాదిట్టంగానేయున్నట్లు కనబడుచున్నది. "తేలికగా చేసినది తేలికగానే నశించును" అను సామెత చప్పగనేయున్నది——అని కొందరు తలచినను——

కౌశల్యాలు

వద్దులెండి; పర్వాలేదు. ఇక్కడ బాగానే వున్నది. ఇంకను, నాపని గూడా యిక్కడ బాగా అయితే అందరికి లాభకరముగానే వుండుగల దని నాకు నిశ్చయముగా నమ్మకమున్నది.

భీష్ముడు

అదేమిటో చెప్పండి.

కౌశల్యాలు

నేను విన్నా—కాలయాపనయెందుకుగాని—మీ తల్లి జ్వరపీడితురాలై మరణావస్థలోనున్నట్లు వింటిని. నాకు విచారముగా నున్నది.

భీష్ముడు

నేను సందేహించుటలేదు.

కౌశల్యాలు

నాకు చాలవిచారముగా నున్నది.

భీష్ముడు

మంచిది; చెప్పండి.

కౌశల్యాలు

మరి సరి! ఆమె కడుముసలి; మనమందఱముగూడ ఒకనాటికి మట్టి అయ్యేవాళ్ళమే......అందువల్ల యిప్పుడు నేనిట్లుపోవుచూ ఉండి 'వెన్నముద్దను రెండుసార్లు కొరకవలెనా'అని యనుకొంటిని; ఇదంతా యెందుకు! టూకీగా ఇక్కడంతా చాలా పుకారుగా ఉన్నది. మీరిక్కడ చేరినదిమొదలుకొని మీయిద్దరిమధ్య యేదో కొంత నటన—యేదో కుటుంబవ్యవహారము—జరుగుతూ ఉన్నదనీ—

కౌశ్వాలు

అప్పుడు పందెమున నోడినయెడల స్వర్గమైన మీ జీవితమే దాని కాహుతి కాగలదు. ప్రపంచ మొసగగల సర్వసౌఖ్యానందముల గలిగియుండి, అమితమగు నైశ్వర్యమునకు వారసులై యున్నారు. మీ ముద్దుల బిడ్డను జూచియైనను, మీ ప్రేమపాత్రమగు భార్యకొరకైనను మీరు జీవింప వలసియుండును. కరుణార్ద్రహస్తములు ఆశీర్వచముపై నాశీర్వాదముల మీపై ప్రసరింపుమన్నట్లున్నది

భీష్ముడు

మీరు చెప్పు సర్వసౌఖ్యములయెడ నేను విముఖుడనైన నేమి? విముఖుడు కావలసియున్న నేమి!

కౌశ్వాలు

సర్వనాశనము అయ్యో! ఇచ్చట ఈ మారుమూల సర్వతోముఖమగు నీ యుద్ధమారంభించినచో...... ఉర్వరయగు దక్షిణతీరములకు పొండి. చాలదూరము పొండి. స్వర్గమువైపునకు శిరముల నెత్తగలిగియున్న వారి దేశములకు పొండి. వారిని పురికొల్పునటుల సమావేశముల నొనగూర్పుడు. అచటివారి సంపదను రక్తబిందువనగునకు సయితము ఏదులుగ జేయుడు. మే మొసగజాలునది రక్తముకాదు; ఈ మొండిబండలను సైతము మాహారముగ మార్చజాలు చెమ్మటనుమాత్రమే.

భీష్ముడు

నే నిచ్చటనే నిలిచెదను. ఇచ్చటనే నాయావాసము గలదు. ఇచ్చటనే యుద్ధమొసర్చి జయించెదను.

నంతెలో జీవితముల నష్ట మొనరింపజాలు నష్టములెల్ల లభింపగలవు. మానద్రవ్యము చాలకొలదియని భగవంతుడే ఎరుగును. అయినా ఒక సారి దీనిని కట్టివామంటే మనకెల్లా సామాన్యమైనదే అయిన నా, నీ రాష్ట్రమాత్రం సమగ్రంగా ఉన్నదని చెప్పుకోవచ్చు.

భీష్ముడు

అయితే ద్రవ్యం సంగతేమి?

కౌశ్యాలు

ఆ అక్కడనే ఉండేసంకటం ఉచ్చే ప్రతివక్రానికి కుంపకట్టు మెల్లుసంగతి ఎత్తితే కున్నులు వెరకపడతవి మీసహాయం లేకుంటే యీపని మూల పడియుండవలసిందే. నేనూ దీని ఎత్తవలసియుంటుంది. మీరుగాక నాకు సహాయులుగా, ఉపన్యాసకులుగా, ఉంటే అన్నీ ప్రవాహమువలె సాగిపోగలవు; ప్రయత్నం పూర్తి అయినతర్వాత నేను మీసహాయమును మరచిపోను—నాసంగతి కనిపెంచండి.

భీష్ముడు

అంటే, నన్ను కొనివేయవలెనని ఉన్నారన్నమాట

కౌశ్యాలు

నావిన్నపము వేరువిధముగా తెలియజేయవలె' ఇద్దరిలాభముకొరకు అని—విషయము రెండువిధాలుగా ఉన్నది—మనకు నష్టము కలిగించిన భేదభావములు అనుఅగాధమునకు (అందుకు ఇద్దరమూ బాధ్యులమే) స్నేహారీత్యా ఇతరత్ర నంతెనకట్టి కప్పివేయవలెనని

భీష్ముడు

మీ కిది మంచితెరుగేము కాదు—

